HYDERABAD EDITION

★

హైదరాబాదు
శనివారం
13-12-1980

THE ANDHRA PATRIKA
(Regd. No. H/HD 231)
(Licenced to Post Without Prepayment)

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాదు ఎడిషన్
సంపుటం : 07
సంచిక : 249
పుటలు : 6
వెల : 35 పైసలు

ఆంధ్రసచిత్రవారపత్రిక
త్వరలో ప్రారంభించు సీరియల్ నవలలు:
★ రాగబంధితులు
★ నర్సింగ్ హోమ్
★ రాగజ్వాల

రంగారెడ్డి జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య బలహీన వర్గాలకు మేకలను పంపిణీ చేశారు. మంత్రులు శ్రీయుతులు ఎం. మాణిక్ రావు, కె. ప్రభాకరరెడ్డి, పి. జనార్దనరెడ్డి తదితరులు కూడా ఈ ఫోటోలో ఉన్నారు.

వెనుకబడిన తరగతుల నిర్ధారణకు అందరూ ఆమోదించే సూత్రం అవసరం: ప్రధాని

న్యూఢిల్లీ, డిసెంబరు 12: సమాజంలో వెనుకబడిన తరగతులు అంటే అగ్రకులాలు ఎవరు? అనేది నిర్ణయించడానికి అందరూ ఆమోదించేసూత్రాన్ని రూపొందించాలని ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి వెనుకబడిన తరగతుల కమీషన్ ముగింపు సమావేశంలో చెప్పారు.

కులాన్నిబట్టి నిర్ణయం చేయాలా లేక ఆర్థిక పరిస్థితినిబట్టి చేయాలా? అనే విషయంపై వివాదం సాగుతున్నది. కనుక ఈ వర్గీకరణ మొదట్లోనే చిక్కుగానే వుంటూ వచ్చింది. ఒక్కోసారి ఈ తరగతి గ్రేడులు, రాష్ట్రాలకు పోటీ పడుతున్నట్లు కూడా తోస్తున్నది. రాజ్యాంగ సూత్రాలు వెనుకబడ్డ వర్గాల వ్యవహారం కేవలం వారిదే అని రాష్ట్రాలు ఈ వర్గాల అభ్యున్నతికై చర్యలు తీసుకోవాలి. ఇవి ఎలా వర్గాలను సమీకరించేసూత్రాన్ని రూపొందించాలని ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి వెనుకబడిన తరగతుల కమీషన్ ముగింపు సమావేశంలో చెప్పారు.

కులాన్నిబట్టి నిర్ణయం చేయాలా లేక ఆర్థిక పరిస్థితినిబట్టి చేయాలా? అనే విషయంపై వివాదం సాగుతున్నది. కనుక ఈ వర్గీకరణ మొదట్లోనే చిక్కుగానే వుంటూ వచ్చింది. ఒక్కోసారి ఈ తరగతి గ్రేడులు, రాష్ట్రాలకు పోటీ పడుతున్నట్లు కూడా తోస్తున్నది. రాజ్యాంగ సూత్రాలు వెనుకబడ్డ

మారుతి బిల్లుపై తీర్మానం ప్రతిపాదనకు లోక్‌సభలో ప్రతిపక్షాల విఫల యత్నం

న్యూఢిల్లీ, డిసెంబరు 12:

మారుతి కంపెనీకి సంబంధించిన కొన్నిపత్రాలను సమర్పించేందుకు అనుమతినివ్వాలని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంపై అర్ధంతరంగా చర్చ జరగడానికి వీలులేకుండాచేసిన ప్రభుత్వంపై పార్టీల తీర్మానం ప్రతిపాదించేలా లోక్‌సభలో ప్రతిపక్షం గట్టిగా ప్రయత్నించి విఫలమైంది.

పార్లమెంటు లైబ్రరీలో ఈ కంపెనీకి సంబంధించిన వార్షిక నివేదికలు, జేబ్సు షీట్లు, ఆడిటర్ ప్రభుత్వ పత్రాలు లేకపోవడం వల్ల సభాపతికి శ్రీ జ్యోతిర్మయిబాసు తమ ఆందోళన వెల్లడించారు. న్యాయసంబంధ సమస్యలు కాబట్టి సభ్యులకు సమగ్రసమాచారం లభించలేదని ఆన్నారు. ఇది సభా గౌరవానికి తగ్గింది గనుక పార్టీల తీర్మానం ప్రతిపాదించవలసిందని ఆయన కోరారు.

శ్రీ చరణ్‌సింగ్ కూడా ఆయనవాదాన్నే సమర్థించారు. ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యులు ఈ విషయంపై చెప్పిందంతా విని పార్టీల సమన్వయ ఫలితం ఇందులో లభిస్తుందని సభాపతి అన్నారు. అలువా తమ నిర్ణయం ప్రకటించే ముందు లాబు విషయాన్నిపరిశీలించగలమన్నారు.

అనంతరమైన పత్రాలను సభవారికి అందేటట్లు చూడాలని ప్రభుత్వాన్ని తిరిగి అర్థించగలమని చెప్పారు.

కాం. కాం. సభ్యులు కేటలు, అల్లూరిమధ్య శ్రీ బోసును శ్రీయుతులు చవ్హాన్, అటల్ బిహారీవాజపాయి, ఇంద్రజిత్‌గుప్తా, రాఘవ ఆచార్యశాస్త్రి, దామోదర్ వాలానీ గట్టిగానే ప్రతిఘటించారు.

మారుతీకంపెనీని స్వాధీనం చేసుకుంటూ జారీ చేసిన ఆర్డినెన్సుస్థానే ప్రభుత్వబిల్లు ఒక దానికై ఖాళ చర్చ జరగాల్సిఉంది.

నిబంధనల ప్రకారం ఆ ఆర్డినెన్సు విధి స్థితులలో జారీ చేయాల్సి వచ్చిందనేషయమై ఒక ప్రకటన చేయాల్సి ఉంటుందని శ్రీ అరిస్‌బేగ్ [కాం. కాం.] అన్నారు.

ఏ నిబంధనక్రింద ప్రతిపక్ష తీర్మానాలను కొరులోంద చెప్పలేరా అని సభాపతి అడిగిన ప్రశ్నకు ప్రభుత్వపక్షంవారి ఒక తెగకు పక్షపాతమధ్య నిబంధనలు ఎప్పటికీ సమగ్రదాఖలవని శ్రీ జీత్‌మలానీ అన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం సక్రమంగా పనిచేసేట్లు చూడాలంటే సక్రమంగార్చ జరగడానికి కావలసినపత్రాలు లభించేట్లు మీరు చూడాలని సభాపతితో ఆయన అన్నారు.

ప్రతిపక్షం వారి వాదాన్ని సమర్థించే అనేక విషయాలను తాము వివరించగలమని లాబాటి ఇచ్చకం ఒక దాన్ని చేలో పూపులూ (శ్రీ రతన్‌సింగ్ రాజన (జనతా) అన్నారు.

పత్రాలు లభించేయనుని ప్రభుత్వాన్ని పరులేకర్, ఇంద్రజిత్ గుప్తా, రామ్‌జీత్‌మలానీ మీరు కొరినపక్షంలో ప్రజలు దీని అంతా ఆలోచిస్తారు సంతకాలు చేశారు.

ఎన్. జి. ఓ. ల సమ్మె నిర్ణయంలోమార్పులేదు రామమూర్తి ప్రకటన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, డిసెంబర్ 12:

తమ కోర్కెలపై ప్రభుత్వంతో శుక్రవారం జరిపిన చర్చలు ఫలప్రదం కాలేదని రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త మండలి అధ్యక్షులు, శ్రీ జి. రామమూర్తి తెలియజేశారు.

ప్రభుత్వంతో జరిపిన సంప్రదింపులు ఫలప్రదం కాలేదు గనుక తమ కార్యక్రమంలో మార్పు లేదనీ, ఈనెల 16 వ తేదీ అర్ధరాత్రిముండి నిరవధిక సమ్మె ప్రారంభిస్తామని శ్రీ రామమూర్తి ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

ముందుగా ఉద్యోగ సంఘాల సంప్రదింపుల సంఘ సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్యతోను, అనంతరం మంత్రివర్గ ఉపసంఘంతో చర్చలు జరిపామనీ, చర్చలు మాత్రం సుహృద్భావ వాతావరణంలో జరిగాయని ఆయన తెలిపారు.

నిరవధిక సమ్మెలో దాదాపు లక్షన్నర మంది ఉద్యోగులు పాల్గొంటారని ఆయన చెప్పారు.

ప్రభుత్వం తరపునుండి మంత్రులు శ్రీయుతులు కె. ప్రభాకరరెడ్డి, సి. రాంభూపాల్‌రెడ్డి, దివి కొండయ్య చౌదరి, సి. జగన్నాథరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి పాల్గొన్నారు.

ఉద్యోగుల పక్షాన శ్రీ రామమూర్తితో బాటు శ్రీయుతులు ఆర్. శ్రీనివాసరావు ఎం. ఎ. లతీఫ్, కె. నారాయణ, వి. భద్రయ్య, కె. ఎం. రసూల్, భగవాన్లు, లక్ష్మీదాస్, కె. ఎన్. ఎస్. రెడ్డి, పరుచూరి రావు పాల్గొన్నారు.

కేరళ అసెంబ్లీలో మళ్ళీ గందరగోళం; వాకౌట్

త్రివేంద్రం, డిశంబరు 12:

కేరళ శాసనసభలో నేడు వరుసగా రెండవ రోజున పెద్దఎత్తున గందరగోళం జరిగింది. యాధత్తు ప్రతిపక్షం ఈ రోజు కూడా సభ నుండి వాకౌట్ జరిపింది. రెండువర్గాలమధ్య కొట్లాటలు జరిగిన కోస్తాగ్రామంపూంతురలో శాంతి స్థాపనకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు వంతృప్తికరిగించక పోవడంతో ప్రతిపక్షాల వారు వాకౌట్ జరిపారు.

జరుగురు ప్రతిపక్ష సభ్యులు శఁగ్రామంలో ఏర్పడిన దీర్ఘమైన పరిస్థితిపై వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించడానికి నోటీసు ఇచ్చారు.

రీగన్‌చే మంత్రులుగా 8 మంది ఎంపిక

వాషింగ్టన్, డిసెంబరు 12:

అమెరికా అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ రీగన్ మంత్రివర్గాన్ని ఎనిమిదిమందిని ఎంపిక చేశారు. రక్షణమంత్రిగా శ్రీ కాస్పార్ విన్‌బెర్గర్, ఆర్థికమంత్రిగా శ్రీ డోనాల్డ్ రీగన్, సి. ఐ. ఎ. డైరెక్టరుగా శ్రీ విలియం కేసీలను ఎంపిక చేశారు. ఇది ఆయన చేసిన తొలి ప్రకటన. దాదాపు సగంమంది మంత్రుల ఎంపిక జరిగినట్లే. అయితే విదేశాంగమంత్రి ఎవరు అనేది చెప్పలేదు.

హైదరాబాద్ టి.వి.

13-12-80 శనివారం

,అనురాగ్' హిందీ చిత్రం, నటీనటులు— రాజేష్‌ఖన్నా, మనుపమ నటుల్లు, వినోద్‌మెహ్రా తదితరులు.

హైదరాబాదు డిసెంబరు 12

యువజన దినోత్సవంలో భాగంగా 14 వ తేదీన లాల్‌బహదూర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వ యువజన సేవల విభాగం ఆటల పోటీలను ఏర్పాటు చేసింది.

మంత్రి పంపిన తంతి 3 రోజులకు అందిన వైనం

జబల్‌పూరు, డిసెంబరు 12:

తంతి తపాలా విభాగం చేసే అలస్యాలు కేవలం సాధారణ ప్రజలకేగాక మంత్రులకు కూడా వస్తున్నాయన్నదానికి పాతదైనప్పటికీ సంబంధించిన ఉదంతం నేడిక్కడ వెలుగులోకి వచ్చింది.

మధ్యప్రదేశ్‌లో పర్యటించేముందు మంత్రి కమ్యూనికేషన్లమంత్రి శ్రీ పి. ఎం. స్టీఫెన్ ఒక శాసనసభ్యుడికి ఇచ్చిన మెలిగ్రాం శ్రీ స్టీఫెన్ మధ్యప్రదేశ్‌లో తన పర్యటన ముగించుకొని వెళ్ళిపోయిన మూడు రోజులకు అందింది.

తాము జబల్‌పూరు వస్తున్నామనీ, స్టేషన్‌కు వచ్చి కలవవలసిందిగా శ్రీ స్టీఫెన్ జబల్‌పూర్ శాసనసభ్యుడు శ్రీ దినేష్‌మిశ్రాకు మెలిగ్రామ్ ఇచ్చారు. శ్రీ స్టీఫెన్ మధ్యప్రదేశ్‌లో రెండురోజులు పర్యటించివెళ్ళిపోయిన మూడు రోజులకు ఆ మెలిగ్రాం శ్రీ మిశ్రాకు అందింది. (హి. స.)

—o—o—o—

చైనా, పాకిస్తాన్‌లచే భారత గగన పరిధి అతిక్రమణ

న్యూఢిల్లీ, డిసెంబరు 12:

చైనీస్, పాకిస్తానీ విమానాలు ఏప్రిల్—నవంబరు మధ్య కాలంలో చెప్పుకోదగ్గ సార్లు భారత గగన పరిధిని ఉల్లంఘించాయని రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ శివరాజ పాటిల్ రాజ్యసభలో శ్రీ వీరేన్ షాకు ఇచ్చిన లిఖితసమాధానంలో పేర్కొన్నారు. పాకిస్తాన్‌కు విరసన తెలుపడం, చైనాకు ఈ విషయం చెప్పడం జరిగిందని చెప్పడింపారు.

"సరిహద్దులలో తమవైపున విమానాల ద్వారా సర్వే జరుపదలచినట్లు చైనా ఇటీవలే తెలిపింది. సాంకేతిక కారణాలు ఆధారంగా పొరపాటున చైనా విమానాలు భారత గగన పరిధిలోకి చొచ్చుకువస్తే పట్టించుకోకూడదని, అర్థం చేసుకోవాలనిభారత్‌ను కోరింది.

అయితే ఈ సర్వే చైనా ఇచ్చిన హామీలకు లోబడి జరగాలని భారత్ సూచించింది. కొన్ని ఉల్లంఘనలు జరిగిన మాట నిజమని చైనా ప్రభుత్వం అంగీకరించింది. హామీలకు అనుగుణంగా వ్యవహరించాలని తమ సిబ్బందికి చైనా ఆదేశాలిచ్చింది." అని శ్రీ పాటిల్ వివరించారు.

భారత్ సరిహద్దులలో చైనా, అమెరికాల కార్యకలాపాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 12:

ఉన్నతస్థాయి అమెరికన్, చైనీస్ సైనిక ప్రతినిధివర్గాలు నవంబరులో పాకిస్తాన్‌పంద ర్శించి వెళ్లారు, రిసాల్‌పూరు, వర్గోదారిన రాలలో కొన్ని విమాన స్థావరాలను చూశాయని, ఇటీ పాక్—అఫ్ఘన్, పాక్—భారత్ సరిహద్దులలో వున్నాయని విదేశాంగమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు లోక్ సభలో చెప్పారు.

అమెరికా ప్రతినిధి వరానికి అడ్మిరల్ రాబర్ట్ లాంగ్, చైనీస్ బృందానికి విమాన దళాధిపతి 'వాంగ్‌డింగ్‌కై' నాయకత్వం వహించారు. భారత సరిహద్దులలో చైనా పాకిస్తాన్‌ల సంయుక్త విన్యాసాలు జరిగిన వార్త ప్రభుత్వానికి తెలియదని శ్రీ జస్వంతసింగ్‌కు చెప్పారు.

త్రిపురలో నూనె అన్వేషణకు సోవియట్ బృందం త్వరలో రాక

సూర్యా, డిసెంబరు 12:

త్రిపురలో నూనె, సహజవాయువు నిక్షేపాల అన్వేషణలో భారత్‌కు సహాయపడేందుకు సోవియట్ నిపుణుల బృందం ఒకటి త్వరలో భారత్‌కు బయలు దేరుతున్నది.

వచ్చే రెండేండ్లలో భారత్—రష్యా కలసి జరిపే అన్వేషణలో భాగంగా పశ్చిమ బెంగాల్ జెయిలాబికల్ సేక్షను కూడా తవ్వారు చేస్తారు.

వచ్చే యేడాదినుంచి రెండు దేశాలమధ్య ఆర్థిక, శాస్త్రసాంకేతిక రంగాలలో సహకారానికి సంబంధించిన అయిదేండ్ల కార్యక్రమంలో భాగంగా అవసరాలు పుష్కలంగా కలిగి కృషి చేయడం ప్రారంభం కాగలదు. రష్యా ఆరోగ్య పరిశ్రమ మంత్రివ్యాఖ్యలు ఈ విషయం ప్రకటించింది.

భారత సరిహద్దులలో చైనా, అమెరికాల కార్యకలాపాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 12:

ఉన్నతస్థాయి అమెరికన్, చైనీస్ సైనిక ప్రతినిధివర్గాలు నవంబరులో పాకిస్తాన్‌పంద ర్శించి వెళ్లారు, రిసాల్‌పూరు, వర్గోదారిన రాలలో కొన్ని విమాన స్థావరాలను చూశాయని, ఇటీ పాక్—అఫ్ఘన్, పాక్—భారత్ సరిహద్దులలో వున్నాయని విదేశాంగమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు లోక్ సభలో చెప్పారు.

అమెరికా ప్రతినిధి వరానికి అడ్మిరల్ రాబర్ట్ లాంగ్, చైనీస్ బృందానికి విమాన దళాధిపతి 'వాంగ్‌డింగ్‌కై' నాయకత్వం వహించారు. భారత సరిహద్దులలో చైనా పాకిస్తాన్‌ల సంయుక్త విన్యాసాలు జరిగిన వార్త ప్రభుత్వానికి తెలియదని శ్రీ జస్వంతసింగ్‌కు చెప్పారు.

ప్రభుత్వ కార్యదర్శుల సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 12:

రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, హోంశాఖాధ్యక్షులు సమావేశం గనవరిలో ఒకటవదలినట్లు, దేశీయాంగ శాఖ సహాయమంత్రి శ్రీ మత్స్యనారాజ్య సభలో వెల్లడించారు. శాంతి భద్రతలసమస్యలు కొన్ని అంశాలు పరిశీలించబడుతాయి.

శవం స్వాధీనం

భానుమకొండ, డిశంబరు 12

పరింనగర్ జిల్లా దామెర గ్రామానికి చెందిన గడ్డం బుచ్చిరాములుని నవంబర్ 30వ తేదీన పార్థసారథి అలోపలై వరంగల్ జిల్లాలోని పానుదేవరపల్లి గ్రామనివాసులైన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.

దామెర గ్రామం నీళ్ళలో పూడ్చిపెట్టిన శవాన్ని మొన్న బయటకు తీసిపోస్టుమార్టం పరీక్షకు పంపారు.

రు. 3 కోట్లతో పోలీసుకార్యాలయ భవనాలు: రాష్ట్రపతి శంకుస్థాపన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, డిసెంబరు 12:

పోలీసు కార్యాలయాలన్నీ ఒకే భవనంలో ఏర్పాటు చేసేందుకు సుమారు రు. 3 కోట్ల వ్యయంతో ఒక భవన సముదాయాన్ని నగరంలో ఏర్పాటు చేయాలని తలపెట్టినట్లు రాష్ట్ర హోంశాఖామంత్రి శ్రీ కె. ప్రభాకర రెడ్డి వెల్లడించారు.

ఈ భవన సముదాయ నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య సూత్రప్రాయంగా అంగీకరించారనీ, ఈ నెలలో భక్తదాసు సమ్మిళిత రాష్ట్రపతి డాక్టర్ నీలం సంజీవ రెడ్డి చే శంకుస్థాపన చేయించాలని భావిస్తున్నామని మంత్రి తెలిపారు.

హోంగార్డుల వార్షిక దినోత్సవ వందనంగా శుక్రవారం ఇక్కడ గోషామహల్ స్టేడియంలో హోంగార్డుల నుండి మంత్రి గౌరవ వందనాన్ని స్వీకరించి, వారి కవాతును తిలకించారు.

హోంగార్డుల సేవలను నగరాలకే పరిమితం కాకుండా గ్రామ ప్రాంతాలకు కూడా విస్తరింపచేయాలని మంత్రి శ్రీ ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. హోంగార్డులకు ప్రభుత్వం వివిధంగా సదుపాయాలు కల్పించడమన్న విషయాలను ఆలోచించగలమన్నారు.

యువజన సర్వీసులకై కేటాయించిన బడ్జెట్ మొత్తాన్ని 5 టి రూపాయలకు పెంచడానికి ప్రభుత్వం అంగీకరించినట్లు ఆయన తెలియ జేశారు.

వివిధ్యత పరిస్థితులలో పంపకానికి, ముఖ్యంగా వేద, బలిసిన వర్గాల ప్రజలకు హోంగార్డులు చేస్తున్న సేవలను మంత్రి ప్రస్తుతించారు.

అయిదవ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రానికి రు. 1500 కిట్లు కేటాయింపుజరుగగా, ఆరవ ప్రణాళికలో రాష్ట్రానికి రు. 3100 కిటు లభించాయనీ, అందువల్ల ఈ ప్రణాళిక కాలంలో పోలీసు సంక్షేమ, విస్తరణ కార్యక్రమాలు చేపట్టేందుకు అనువుగా పోలీస్‌శాఖకు బడ్జెట్ కేటాయింపు పెరుగుతుందన్న ఆశాభావాన్ని శ్రీ రెడ్డి వ్యక్తపరిచారు.

పోలీస్ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎం. వి. నారాయణ రావు అంతకు ముందు ప్రసంగిస్తూ, జంట నగరాలలో మతకల్లోలాలు చెలరేగినప్పుడు, శ్రీకాకుళం జిల్లాలో వరదలు సంభవించినప్పుడు హోంగార్డులు చేసిన సేవలను కొనియాడారు.

రాష్ట్రానికి 12 వేల మంది హోంగార్డులను నియమించ వచ్చునని, అయితే 7 వేల మంది మాత్రమే ఉన్నారని ఆయన అన్నారు. దీపారు, మధ్యప్రదేశ్ రాష్ట్రంతో పోల్చి చూస్తే ఇది చాలా తక్కువని ఆయన అన్నారు. హోంగార్డులకు రోజుకు గరిష్ఠం రు. 5 లు ఇవ్వగా, ఇప్పుడు రు. 8 పెంచటం జరిగిందన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో పాటు హోంగార్డులు సేవ చేస్తున్నప్పుడు పెద్ద సంఖ్యలో హోంగార్డులుగా చేరాలని శ్రీ నారాయణరావు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ జనరల్ ఏలూరు హోంగార్డుల కంపెనీ కమాండర్ శ్రీ రామమోహనరావు సేవలను ప్రశంసిస్తూ సర్టిఫికేటు అందజేసినట్లు సందర్భంగా ప్రకటించ బడింది.

అంతకు ముందు ఒక వ్యవసాయదారు ఇలు అగ్ని ప్రమాదానికి గురైతే హోంగార్డులు, అగ్ని మాపక దళం ఆ కుటుంబ సభ్యులను ఎలా కాపాడింది ప్రదర్శించడం జరిగింది.

మంత్రి శ్రీ ప్రభాకర రెడ్డి సభా స్థానికి రాగానే పోలీస్ డైరెక్టర్ జనరల్ నారాయణ రావు, ప్రత్యేక పోలీస్ జనరల్ [హోంగార్డు] శ్రీ ఎస్. శుక్లా, హోంగార్డు డిప్యూటీ జనరల్ జనరల్ జి. ఎస్. ప్రభాకర్‌స్వాగతంచెప్పారు.

వంశధార ప్రాజెక్టు రెండవదశ అమలుకు యత్నం: తులసీదాస్

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, డిసెంబరు 12:

వంశధార ప్రాజెక్టు రెండవ దశ అమలు గురించి దర్యాప్తు జరపడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది, మధ్య తరహా నీటిపారుదలశాఖ సహాయ మంత్రి శ్రీ మజ్జి తులసీదాస శుక్రవారం ఉదయం ఇక్కడి సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెరియజేశారు.

వంశధార మొదటి దశతోపాటుగానే రెండవ దశ నిర్మాణం కూడా చేపట్టాలని శ్రీకాకుళం జిల్లా ప్రజలు కోరుతున్నారని శ్రీ తులసీదాస్ అన్నారు. వంశధార ప్రాజెక్టు మొదటి దశ 75 శాతం పూర్తి అయిందని ఆయన పేర్కొన్నారు.

శ్రీకాకుళం జిల్లా పలాస, మందస, సోంపేట, బద్రావురం తాలూకాలకు సేద్యపు నీటి సరఫరా జరగడానికి వంశధార ప్రాజెక్టు రెండవ దశను చేపట్టవలసిన అవసరం కలదని ఆయన తెల్పారు. త్వరలో జిల్లాలో పర్యటించి ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించగలమని ఆయన చెప్పారు.

తమను స్వాతంత్ర్య యోధుడు, పుర్వనాయకుడైన శ్రీ కంటుల వీరాల రెడ్డికి సహాయకులుగా నియమించినందుకు, నంద్యాల నియోజకవర్గ ప్రజలకు తులసీదాస తమ తొలి విలేకరుల గోష్ఠిలో పేర్కొన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో మధ్యరకపు నీటిపారుదల ప్రాజెక్టులైన వెంగళరాయసాగరం, మద్దువలస రిజర్వాయర్, నట్టిగడ్డ రిజర్వాయర్, జంజావతి రిజర్వాయర్‌ల నిర్మాణం వివిధ దశల్లో అమలు జరుగుతోందని ఆయన తెల్పారు.

వంశధార ప్రాజెక్టు రెండవ దశను అమలు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందని శ్రీ తులసీ దాస్ విశదీకరించారు.

జంట నగరాలలో సినిమాలు

ఫలక్‌నుమా—బెల్లంగోలు—వెంకటేశ్వర, రామ్‌కోఠి, ఆజంతా, రక్త సంబంధం—జమ్మి, విజయలక్ష్మి, రీగల్, అల్లాది భార్య—మ 70, పారడైజ్, [illegible] 35, [illegible] 70. [illegible] 35, [illegible] 70. [illegible] 35, [illegible] 70. [illegible] 70, [illegible] 70, [illegible] 70,

నేడే బ్రహ్మాండమైన విడుదల

ఉదయం ఆటతో ప్రారంభం!

శరణ్యలక్ష్మణరావు సమర్పించు రీకో ఫిలింస్

శివదీక్షా

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం

ఆచార్య శ్రీ యస్. దేవదేవయ్య, పి.యస్. కృష్ణ

బసంత్ సినీ ఎన్టర్‌ప్రైజెస్ హైదరాబాద్

వారం పరకు రోజు 4 ఆటలు 11—00, 2—30, 6—00, 9—00 గం.

అరుణి సికింద్రాబాద్—రోజు ఉదయం 11.00 గం.లకు.

విజయలక్ష్మి [illegible]—రోజు 11.30, 2.30, 6.00, 9.00

దుర్గాకళామందిర్ [illegible] వాంబే కలెక్షన్

వ్యాను బుకింగ్ : బసంత్ ఫిల్మ్స్‌లో రోజు ఉ. 11 గం నుండి 1 గం. వరకు మరియు సా. 4 గం. నుండి 5 గం. వరకు స్టాల్స్ తరగబడును గలదు.

—ఉషా ఫిలిమ్స్ రిలీజ

"కేరింగ్ & డాషింగ్ హీరో కృష్ణ

"అల్లరి బావ"గా చిలిపి చేష్టలు చూడండి!

పద్మాలయా వారి

అల్లరి బావ

నిర్మాత యమ్. బాలకృష్ణ

దర్శకత్వం వి. మధుసూదనరావు

ఆర్.డి.బి.

కాకినాడలో ధర్నా: పోలీసులతో లాఠీచార్జీ

నిషేధాజ్ఞలు ఉల్లంఘించి విద్యార్థి కార్యాలయంలో ప్రవేశించబోయిన ఆరు పక్షాల కార్యకర్తల సమితి కార్యకర్తలను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు.

ఈ సందర్భంగా జనతా పార్టీ శాసన సభ్యుడు శ్రీ ఎస్. సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీ నాగాబత్తుల సత్యనారాయణ, సి. పి. యస్. యస్. పి. శ్రీ మోరి వెంకటరమణరావు [జనస్థానిష్టు] జిల్లా కార్మికసంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. గోపాల స్వామి, ఏకాలాంధ్ర పరిషత్ శ్రీ కె. జగన్నాథరావు, జ్యూ. లాయర్ అధ్యక్షుడు శ్రీ వి. నారాయణరావు గాయపడ్డారు.

సుమారు పదిమంది కార్యకర్తలు ఎం 11 డిసెంబర్ నుండి యుగాలూ, ప్రభుత్వ నిధానాలు స్వయంచేతనగా నినాదాలు చేస్తూ రోడ్డుపక్క నిలబడి నాలాలు రాకపోకలకు అడ్డుపడుతూ నిరసించారు.

కళాశాల విద్యార్థుల పత్రం సమర్పించడానికి కార్యాలయం వరకు వెళ్లగా ఆయన అందుబాటులో లేకపోవడంతో కార్యకర్తలు బయటకు వచ్చి ఆ విజ్ఞాపనపత్రం తీసుకున్నారు.

కళాశాల కార్యాలయం ఎదుట బైఠాయించిన వారిని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీ చార్జీ జరిపారు.

ఇది జరుగుతుండగా సుమారు పన్నెండు బస్సు చార్జీలను తగ్గించాలని, అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయాలని కోరుతూ విద్యార్థులు పరీక్షలు, పాఠశాలలను బహిష్కరించి పట్టణ ముఖ్యవీధులగుండా నినాదాలు చేస్తూ ఊరేగింపు జరిపారు.

సుమారు 39 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేయగా వారిని రాజమండ్రి 24 వరకు బ్యాడ్జిషియల్ రిమాండుకు పంపడం జరిగింది. పట్టణంలో దుకాణాలు, బస్సులు తిరగడం ఆపివేశారు.

ఈ రెండు వర్గాల ఆందోళనలు నినాదాలు ఒక ప్రక్క కొనసాగుతూండగా రాష్ట్ర ప్రభుత్వ సన్ గెజిటెడ్ ఉద్యోగులు తమ డిమాండ్లకు మద్దతుగా జిల్లా పరిషత్ కార్యాలయం ముందు తమ రిలే నిరాహార దీక్షను కొనసాగించారు.

పట్టణంలో కనీవినీ ఎరుగనంతగా పోలీసు బందోబస్తు ఏర్పాటయివుంది. ప్రి.స.

దావూషా పద్ధతి ప్రాతినిధ్యం ప్రశ్నే లేదు: శ్రీమతి గాంధి

న్యూఢిల్లీ, డిసెంబరు 12:

దావూషా పద్ధతి ప్రాతినిధ్యం ప్రశ్నే లేదని ప్రధాని శ్రీమతి గాంధి స్పష్టం చేశారు. ఫరాలా పద్ధతి ప్రభుత్వాన్ని తాను ప్రచారం చేస్తున్నానే సూచనను కూడా ఆమె ఖండించారు.

అధ్యక్షపాలన పద్ధతి ప్రభుత్వాలపై పత్రికలు ప్రస్తావించి, తాను ఎలాంటి ప్రభుత్వానికి సుముఖులమని, వ్యతిరేకమని కాదని అనుకున్నారు. అన్ని రకాల ప్రభుత్వాలపై ఇపి రంగ చర్చ జరగాలని మాత్రమే తాను అన్నానన్నారు.

"ఏ ఫారాలో ఎవరికి యిచ్చిన యింటి అన్నా వ్యక్తులో అవో యింకా యిలా అన్నారు: "అసెంబ్లీ అధ్యక్షుడుగా శ్రీ నీలం సంజీవరెడ్డి ఎన్నికయిన తరువాత అదేరా బాదేరా రిక్వా అధ్యక్షుని బారిన పర్యటనను నిర్మించాడానికి అధ్యక్షుడుగా వుంది. భారత రాష్ట్రపతి శ్రీ సంజీవ రెడ్డి రిక్వా వెళ్లినప్పుడే శ్రీ రెడ్డి పర్యటన నిర్మించడమే."

అలాగే ఉద్యమం ప్రధాన లక్ష్యం శాంతి. ఉద్యమంలో పాల్గొనేవారు అది చాలా గట్టిగా పని చేయకపోతున్నది. అల్లరిస్తాన్, నెరాక్... ఇలాన్ యుద్ధాల ధ్వస్త్య అలాగ ఉద్యమంపై వీర్పు చెప్పారాయి."

కర్నూలు జిల్లాలో 150 కిలోల గంజాయి పట్టివేత

కర్నూలు, డిసెంబరు 12:

కర్నూలు జిల్లా ఆత్మకూరు తాలూకా కొత్తపల్లె గ్రామంలో ఎక్సైజ్, పోలీసు సిబ్బంది దాడి చేసి గోనె సంచిలో ధాన్యం క్రింద దాచి వుంచిన 150 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయి విలువ రు. 25 వేలు.

ఈ సందర్భంగా నలుగురిని అరెస్టు చేసి ఆత్మకూరు లో జ్యూడిషియల్ కస్టడీలో వుంచారు.

కర్నూలు తాలూకాలోని బంగారుపేట, గార్లేరు పురం అటవీ ప్రాంతాలలో ఎక్సైజ్ సిబ్బంది దాడులు జరిపి 3,850 లీటర్ల సారా పూటను, కాపు సారా కాసేందుకు వినియోగించే 1,033 కుండలను స్వాధీనం చేసుకున్నారు. ఇదు సారా బట్టీలను అక్కడి అక్కడే ధ్వంసం చేశారు.

ఈ నెలాఖరున వెలువడిన తరగతుల కమిషన్ నివేదిక

న్యూఢిల్లీ, డిసెంబరు 12:

పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. పి. మండల్ అధ్యక్షతన ఏర్పాటైన వెనుకబడిన తరగతుల కమిషన్ ఈ నెలాఖరు వాటికి తన నివేదికను రాష్ట్రపతికి సమర్పించగలదని భావిస్తున్నారు.

తెలియక ప్రేమించినవాడు... తెలియక పెళ్ళి చేసుకున్నవాడు

నడుమ నలిగిన త్యాగమయి!

ఆర్. అచ్చప్ప సమర్పించు

గోమాత ఆర్ట్ క్రియేషన్స్

మాడుముళ్ళబంధం

కలర్



2 వ వారం

SREE PUBS.

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ముత్యాల సుబ్బయ్య

నిర్మాతలు: ఆర్. అశ్వద్ధనారాయణ, పాన్నతోట రఘురాం

లక్ష్మీపుత్ర శ్రీలక్ష్మీపుత్ర

కె. విశ్వనాథ్

కథలో కొత్తదనం! పాత్రలలో నవీనత్వం! సంగీతంలో తియ్యదనం! దర్శకత్వంలో చురుకుదనం! అన్నితరగతులవారికీ విందూదం!

శ్రీమతి తర్క పత్రిక

శుభోదయం



7 వ వారం

LAKSHMI PUBS.

తిరుపతి వెంకటకవులు

తిరుపతి వెంకటకవులు

యు. సూర్యనారాయణబాబు

నిర్మాణంలో

వి. ఆర్. యస్. శర్మ

సమర్పించు

3 వ వారం

శ్రీనివాసన్ ఫిలిమ్స్

తెల్లని కలలకు చేదు నిజాలకు చిత్రరూపం!



సంధ్య

దర్శకత్వం వి. కోదండరామిరెడ్డి

నిర్మాత కంచర్ల సూర్యచంద్రరావు

శ్రీ ఫిలిమ్స్

LAKSHMI PUBS.

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radhakrishna. Phones: 36992, 35567.

గంటల పంచాంగం

విక్రమ సం. డిసెంబరు 13 శనివారం
శ్రీ రుద్రనామ సం. మార్గశిర శుద్ధ షష్ఠి రా. 9–19 ధనిష్ఠ వ. 3–00, వర్జ్యం రా. 10–03 ల 11–37 కు.
1930 వసం. డిసెంబరు 14 ఆదివారం శుద్ధ సప్తమి రా. 8–04. శతభిషం వ. 2–31, వర్జ్యం రా. 8–40 ల 10–12 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1928 – 1972)

ఆంధ్రపత్రిక

ఒక్కులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనఘునకగు దా
నొగులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ రుద్రనామసం. మార్గశిర శుద్ధ షష్ఠి శనివారం

సంయుక్త ప్రకటన

నైరృతి ఆసియా ప్రాంతంలో ఉండే దేశాల వ్యవహారాలలో ఇతరులు కల్పించుకోరాదు, అక్కడి సమస్యలు రాజకీయాల ద్వారానే పరిష్కారం కాగలవు, హిందూమహాసముద్రం శాంతికి నిలయం కావాలి, ఈ సముద్ర ప్రాంతంలో విదేశాలవారి సైనిక స్థావరాలు ఉండరాదు, 1971 లో జరిగిన భారత-సోవియట్ ఒప్పందం ద్వారా బలపడిన మైత్రీభావాలు మరింత పటిష్ఠం కావాలి, సోవియెట్ యూనియన్ అయుధాలపోటీ తీవ్రతని తగ్గించటానికి చేసే కృషిని భారత దేశం బలపరుస్తోంది, ఆగ్నేయ ఆసియా ప్రాంతపు దేశాలు అక్కడి పరిస్థితిని చక్కబెట్టుకోవాలని కోరుకుంటున్నాయి, ఇక్కడ విదేశాల పెత్తనం పనికిరాదు, అరబ్బు ప్రాంతాలనుంచి ఇస్లామిక్ సేనలు ఉపసంహరింపబడాలి, అంతర్జాతీయ - వాణిజ్య - సంబంధాలు ప్రజాస్వామ్య సిద్ధాంతాలని అనుసరించి న్యాయమయిన పద్ధతిలో పునర్నిర్మింపబడాలి, అణుశక్తి, రసాయనాలమీద ఆధారపడే అస్త్రాల పరీక్షలు జరగకూడదు, పెద్ద పెట్టున వినాశనానికి దారితీసే అస్త్రాల అభివృద్ధి కొనసాగరాదు; భారతదేశం, సోవియెట్ యూనియన్‌ల తరఫున శ్రీమతి గాంధి, శ్రీ బ్రెజ్నేవ్‌లు వెలువరించిన సంయుక్త ప్రకటనలోని ప్రధానమయిన అంశాలు ఇవి. ఎంత పాతబడిన విషయమయినప్పటికీ ఈ సందర్భంలో ప్రచ్ఛన్నయుద్ధం ప్రసక్తి తప్పదు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పశ్చిమ్యా అధికారం విస్తరిస్తుందన్న భయంతో అమెరికా సంయుక్త రాష్ట్రాలవారు కొన్ని ఏర్పాటులు చేసుకున్నారు. యూరోపులో ఉత్తర అట్లాంటిక ఒప్పందం (నాటో), పశ్చిమ ఆసియాలో మధ్య పాచ్య ఒప్పందం, ఆగ్నేయ ఆసియాలో అప్రాంతానికి తగిన ఒక ఒప్పందం – వీటిని సైనిక ప్రాతిపదికలమీద అమెరికాలో అప్పటిలో అధికారంలో ఉన్నవారు రూపొందించారు. యూరోపుకి సంబంధించిన ఒప్పందం సంగతి వేరు; మిగిలినవి రెండూ అనతి కాలంలోనే నశించిపోయాయి. పశ్చిమ ఆసియాలో అమెరికా సంయుక్త రాష్ట్రాల అదుపులో వుండే దేశం ఏదీ లేదు. ఆగ్నేయ ఆసియాలోనూ అమెరికా వలన ఏమీ మిగిలలేదు. అయితే, పశ్చిమ ఆసియాలో కొన్ని దేశాలు రష్యాకి దేరువ అవుతున్నట్లు తోస్తుంది. ఇక ఆగ్నేయ ఆసియాలో వియత్‌నామ్ దక్షిణ భాగం సయితం అమెరికాకి దూరమవటమే కాకుండా రష్యాకి దగ్గర అయినట్లు భావించవలసి వస్తోంది. వియత్‌నామ్ ఈ ప్రాంతంలో ఒక సైనిక శక్తిగా కూడా ప్రవర్తిస్తోంది. భారత దేశానికి ఉత్తరంగా ఉండే ఆఫ్‌గనిస్తాన్ - రష్యాసేనల అదుపులో ఉంది. శ్రీ నిక్సన్ అధ్యక్షుడుగా ఉండిన కాలంలో రష్యా, అమెరికాల మధ్య వైరభావాలు కొంత తగ్గినట్లు అనిపించింది; ఈ పరిస్థితి కొంత మార్పు చెందుతున్నట్లు ఊహించటానికి అవకాశం ఉంది. రష్యా ఆధీనంలో ఉంటున్న తూర్పు యూరోపు దేశాలలో ఎంతో కొంత సంచలనం రావచ్చునని పోలాండులో చెలరేగిన కార్మికుల ఉద్యమం సూచిస్తుంది. మొత్తంమీద రష్యా అన్నివయిపులా దృష్టి నిలపుతోందని అనుకోవచ్చు. ప్రచ్ఛన్న యుద్ధం వంటిది మరొకసారి తీవ్రం అయితే అది తటస్థ విధానాలని అనుసరించే దేశాల ప్రయోజనాలకి పనికివస్తుంది. భారతదేశం చీనాతో, పాకిస్తానితో స్నేహంగా ఉండటానికి అంతగా నిలకడగటుంలేదు. ఇటువంటి వీలు ఇతర దేశాలవారికి కొందరికి పనికి రాకపోవచ్చు. శ్రీ బ్రెజ్నేవ్ ఇంతకుముందే పార్లమెంటు భాతం ప్రాంతపు దేశాల కోసం ప్రకటించిన పథకం అక్కడి దేశాల వారినే అంతగా ఆకర్షించలేదు. తటస్థంగా ఉండతలచిన దేశం తొందరపడి ఎవరి పక్షాన్ని ఉండరాదు. భారతదేశం తన అభివృద్ధికి ప్రథమ స్థానం ఇస్తోంది. దీనికి ఉపయోగపడే విదేశ విధానాలు ఎప్పుడూ అనుసరించ తగినవే. ఒక్కొక్కప్పుడు కొన్ని దేశాల సాయమూ అవసరం అవుతుంది కనుక రష్యా అండ ఉండటమూ వాంఛనీయమే. శ్రీ బ్రెజ్నేవ్ వచ్చివెళ్ళడంవలన భారతదేశానికి ఎన్నో విధాలుగా మేలుకలుగుతుందని ఆశించాలి.

అస్సాం మెయిల్ ప్రమాదం: ఒకని మృతి

కలకత్తా, డిసెంబరు 12

తూర్పు రైల్వేలోని దానాపూర్ సెక్షన్‌లో కరిస్తబిహాయావద్ద ఢిల్లీ వెడుతున్న అస్సాం మెయిలు పెట్టెలు పది పట్టాలు తప్పిన ప్రమాదంలో గతరాత్రి ఒక వ్యక్తి మరణించాడు. 22 మంది గాయతడ్డారు గాయపడ్డ వారిలో 7 గురి పరిస్థితి ఆందోళన కరంగా ఉంది.

మరో రైలు మెడికల్ వాన్‌తో వైద్య బృందం ప్రమాదస్థలానికి బయలుదేరివెళ్లాయని రైల్వే ప్రతినిధి ఒకరు తెలియజేశారు. రైల్వే డివిజన్ మేనేజరు, ఇతర అధికారులు కూడా రోడ్డు మార్గానఅక్కడికి బయలుదేరి వెళ్లారు రైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఆర్. పి. సింగ్ కూడా అక్కడికివెళ్లి సహాయ కార్యక్రమాలను అజమాయిషి చేస్తున్నారు.

మాఊరిసమస్య

(ఈక్రింది 'మావూరి సమస్య' పంపినవారందరికీ ఒక నెలరోజులపాటు ఆంధ్రపత్రిక పంపుతాము. సాకర్యమనుకు బట్టి విజయవాడ—హైదరాబాద్ నిడిషన్‌లో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి పంపవలెను.)

జళ్లగుంట

ఇక్కడి ప్రభుత్వ ఉపన్యాసకులలో మందులు దొరకవు.

ఎమ్. వెంకన్నగారు, రిటయిర్డ్ టీచర్, జళ్ళకుంట, చెయ్యేరు పోస్టు, ముమ్మడివరం తాలూకా [తూ. గో.]

గొలపల్లి

2500 మంది జనంకల మా వూరిలో గ్రంథాలయం లేదు.

ఆర్. వేణుమాధవ్, గొల్లపల్లి, పయా బొప్పాపూర్, సిరిసిల్లా తాలూకా [కరీంనగర్] 505305.

దండికుప్పం

మా వూరికి బస్ సౌకర్యం లేదు. ఎన్. ఆర్. రఘు, కేర్ ఎన్. కృష్ణమూర్తి, జి. వి. ఉ. సి. దండికుప్పం, పయా రాళ్లబూదూరు [చిత్తూరు]

మేము, మీరు - మనం

[ఈ నెల 13, 14 తేదీలలో హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ జడిషియల్ ఆఫీసర్లు సమావేశం జరుగుతుంది]

న్యాయము, చట్టము న్యాయవ్యవస్థ—ఇవన్నీ నేడు ఏమోమాటలు. సామాన్య మానవుడు తన పొట్టపోసుకొనేందుకే క్రమించటంతో సరిపోతుంది. బుద్ధిజీవి అనుకునే వ్యక్తి కూడా, దాదాపు అదే పరిధిలోకి దిగుతున్నాడు. ధనవంతుడు ఇంకా ధనార్జనలో నిమగ్నుడవుతున్నాడు. మరి ఎవరికి పడుతుంది సమస్య?

ఇది సామాన్యునికి పట్టినా పట్టకపోయినా, వారి జీవితాలను అనుక్షణమూ ప్రభావితం చేసేది చట్టము, దాని అమలులో పోలీసు వ్యవస్థకు అతీతంగా, చివరి మాటగా నిలిచేది న్యాయ వ్యవస్థ సమస్యా! ఇది ఒన్—వే— ట్రాఫిక్ నిబంధనల నుంచి, పంచదార ఎక్కువ ధర కమ్మిన నిబంధనల వరకు, శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికల వివాదందాకా, అంతర్గతంగానూ బహిరంగంగానూ కనబడే వ్యవస్థ.

కాని ఇది ప్రజలను ఆకర్షించవలసినంతగా, వారిలో ఉత్సుకతను రేకెత్తించవలసినంతగా, ఆకర్షించటంలేదు. ఇది దురదృష్టకర పరిణామం.

నిజానికి బీదవాని జీవితాన్ని, సామాన్యుని జీవితాన్ని, న్యాయ వ్యవస్థ రక్షించినంగా, ఆ జీవితాలలో జోక్యం చేసుకొనినంతగా, రాజకీయాలు జరిపం చేసుకవు. కాని నేడు మన పూనిరి రాజకీయాలు, ప్రణవాయువు అవకాశవాదంగా ఉంది.

మన రాజ్యాంగం ఏర్పడిన ఉషఃకాలంలోని కాస్రెడ్ ఎ. కె. గోపాలన్ కేసు నుంచి మొన్న మొన్నటి శ్రీమతి ఇందిరాగాంధి మీది కేసులో వరకూ, మేజిస్ట్రేటు కోర్టువేసినంతవరకూ, జరిగిన న్యాయశాస్త్ర పయనం రాజ్యాంగ బాట మీద మన ప్రయాణం, అధ్యవసర కాలంలోని ఎన సేసు గరిడీలు— అన్నీ తమాషా తమాషా విషయాలు, కాని వారు ప్రస్తుతం అప్రస్తుతులు.

ఇంక విషయాన్ని చేత పాలకులు, ప్రజలూ గుర్తించాలి. సుప్రీంకోర్టు, హైకోర్టులూ వైట్ హౌస్‌లు కావచ్చు. కాని భూమికలు లేని, పునాదులు లేని వైట్ హౌస్‌లు ఉండవు మనకూ! న్యాయ వ్యవస్థను పునాదులు సబార్డినేట్ న్యాయ వ్యవస్థ— అంటే సివిల్, క్రిమినల్, అలాగాకేంద్రంలో మనకు కనిపించేదేమంటే కోర్టులు, మేజిస్ట్రేటు కోర్టులు, సెషన్ కోర్టులూ, జిల్లాలు బెంచ్ కోర్టులూనూ. వాటిని పరిరక్షించి న్యాయ వ్యవస్థను గురించి పట్టించటం పేల పిచిని సేసు చేయటమే అవుతుంది.

ఇంకో ముఖ్య విషయం. దేశంలోని అనేక ప్రాంతాలలో ముఖ్యంగా ఉత్తర భారతంలోని ఉత్తరప్రదేశ్, బీహార్‌లో పోలీసులకు మధ్య చాలా అగాధాలు ఉన్నాయి. ఇక్కడ, పోలీసు కేసులో జరుక్కుని, విచారణ చేయడం, నేరస్థులను అరెస్టు చేయడం, ఇవన్నీ పోలీసులకు ఎన్నో సమస్యలు. వీరి వ్యవహారాన్ని, అలాగ సమస్యలను అరికట్టడం లేదు.

దేశంలో నేడు అలాగ మరికొన్ని వివాదంలో ఒకటి న్యాయవ్యవస్థలోని జాప్యాలు, పేరుకుపోయిన వ్యవహారాలు అని. ఇంటలోని నిజానిజాలను తెలుసుకోవటం అవుతుంది. దీనిలో పెద్దపాలు భాగం ఆధారరహితం. ప్రతి పట్టీ, న్యాయస్థానాలలో ఉన్న వ్యవహారాన్ని సమర్థవంతమైన న్యాయవాది చేయాలని అనుకుంటాడు. దీని ఫలితంగా ఒక న్యాయవాదికి, ఒక్కొక్కలోజున 30 లేదా 40 వ్యవహారాలుండవచ్చు. దీనితోటు పైగా ఒకే రోజు పనులో, ఒకే చోట మనకు 10 న్యాయస్థానాలున్నాయి చోట, దీనికి ఒక్కన్యాయవాది హాజరవ్వలంటే? ఆ వ్యవహారాలు మరో న్యాయవాది చేయాలి? దీని పరిష్కారం ఎలాగ?

ఇంక విషయాన్ని మనం విస్మరించకూడదు. మనలో ఎవరో ప్రభుత్వ కార్యాలయాలలోనో, ఒక్క ఆఫీసులో ఆసనంలో కూర్చుని తమ చేతులతో పని కాకుండా న్యాయస్థానాలలోని పని. ఇది మనకు రంగాల సమస్యయము. న్యాయస్థానం, న్యాయవాది [రు] పార్టీ— ఇందులో ఎవరికి ఏది జరిగినా, ఎవరు సిద్ధపడకపోయినా, పని ఆగిపోతుంది. ఇంకలుండే సిద్ధపడినా, సాక్షులు రాకపోతే, ఆగక తప్పదు. ఇలా కిందటివీ పట్టుకుంటూ పోతేగానే న్యాయస్థానం, న్యాయాధికారులు.

(ఇంకావుంది)

కాకుమను జూరానాథ్

ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ఆమోదించిన తెలుగుతల్లి నమూనా. ఈ నమూనాను విజయవాడపట్టణ అభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షుడు శ్రీ జి. వెంకటరమణరెడ్డి రూపొందించారు.

కృష్ణింధ్రకాండ

యామిశోల పద్మనాభస్వామి

1 వ సర్గ

(మయూర నృత్యం)

అమీ మయూరా శోభంతే
ప్రవృత్యంత ఇతస్తతః
ఈ వన శోభకీ, పువ్వుల నవకానికీ,
మధుర వాసనలకూ, లతా వృక్షాల
బిగికౌగిలింతలకూ, కోయిల కూతలకూ,
కొదమ తుమ్మదల రోదలకూ
చలువగాలులకూ సతమతమవుతూన్న
నన్ను ఈవలంత చాలదని కాబజోలు
చూడు లక్ష్మణా ! మయూరాలు
నృత్య మారంభించాయి.
స్వైః పక్షైః పవనోద్ధూతైః
గవాక్షైః స్ఫాటికైరివ
శిఖినీభిః పరివృతాః
తవిరే మదమూర్ఛితాః
మన్మథాభి పరీతస్య
మమ మన్మథ వర్ధనాః
స్ఫటిక మయములైన కిటికీ తలుపుల్లాగా గాలికి రెక్కలు ఎగురుతూ ఆడ నెమిళ్లలో కలసి అమత్త మయూరాలు నాలో ఇనుమిక్కిలిగా మదన వికారాన్ని పెంచుతూ విరహానైపథనన్ను వెక్కిరిస్తున్నట్లు నృత్యం చేస్తున్నాయి.

పశ్య ! లక్ష్మణ ! నృత్యంతం
మయూరము పవృత్యతి
శిఖినీ మన్మథార్తైషా
భర్తారం గిరిసానుని
మదన తాపముతో బాధపడుతూన్న ఆ ఆడనెమలి కొండ చరియపై నృత్యం చేస్తూన్న మగనిని మగనెమలిని పమీపించి వగలొలుకుతూ నృత్యంచేస్తూంది చూడు లక్ష్మణా !
లామేవ మనసా రామాం
మయూరోప్యనుధావతి
చిత్యత్ యుచిరే పక్షౌ
రుతైః రుపహ సన్నివ
నృత్యముతో మనోరమణియైన ప్రియురాలిని చూచి రెక్కలు చాచి వెంటపడి మగనెమలి ప్రాణప్రేమోన్మత్తుడై నృత్య భంగిమలు చూపుతూంది వింతగా నేక పెట్టుతూ నన్ను హాస్యమాడుతూన్నట్టుంది.

(సశేషం)

దినఫలం

13-12-80 శనివారం

శక సం. 1902 ఆగ్రహా—22

మేషం : దూర ప్రయాణం చేయాలనే సంకల్పం కలుగుతుంది. ఆదాయం లోపంలేదు. సూతన విషయాలు అనేకం తెలిసికొంటారు. సాటివారి పోటీ తట్టుకోగలుగుతారు.

వృషభం : అరోగ్యలోపంలేదుగాని, బాగా బాటాటంగా కార్యంగానికి దిగండి. మీ కార్యాలు సుగమంగా నెరవేర్చుకోండి. ఆదాయంగల దినం. అన్ని విధాలా మేలున్నది.

మిధునం : కార్య విఘ్నానికి జంకకండి. ఇది సహజమే. ఎంత కృషిస్తే అంత మేలున్నది. తోడివారో, మిత్రులో, అధికార వర్గంవారో మీకు మేలుచేయనున్నారు.

కర్కాటకం : అవకాశాలున్నాయి. చిక్కిన వానిని ఉపయోగించుకొని ధన లబ్ధి పొందండి. మేలుకోరేవారున్నారు. వారిని దగ్గరుతీసి లాభం పొందండి.

సింహం : వైద్యులకు, ఇంజనీయరు వృత్తిలోని వారికి, ఉపాధ్యాయులకు వూహించరాని అవకాశాలు చిక్కే మార్గమున్నది. ఆలోచనలు ఫలించగలదినం.

కన్య : ఉద్యోగ వృత్తులలో చాల మెలకువ గలిగి ప్రవరించాలి. ఒకానొక శుభవార్త ఉద్యోగ రీత్యా విసగలుగుతారు. వ్యర్థాదాయంగలదినం. షిఫ్టారిజ్ తంలో ఏదో కలతలేర్పడగలవు.

తుల : మీ తాలూకు వస్తువులు పోవటం, చికాకులు సంభవించటం, వ్యాపారానికి వూహించని ఆటంకాలు రావటం, అధికారులవలని యిబ్బందులుండటం గమనించగలుగుతారు.

వృశ్చికం : జంతువుల మూలాన్న ప్రమాదమో, రాజకీయంగా ఇబ్బందులు చెప్పు వీరైన దినం. జాగ్రత్తగా ఉండాలి. రాజసారో, జాగ్రత్త ! ఆదాయం లేక పోలేదు.

ధనుస్సు : వ్యాపారం బాగా సాగుతుంది. మానసిక యిబ్బందులు, వనుల పట్లగల యిబ్బందులు తొలగిపోతాయి. ఏదో లబ్ధి పొందే అవకాశంగల దినం.

మకరం : వక్రిలిన వ్యాపారంలో, సభా కార్యక్రమంలో, ఒకవేళ రాజకీయంగానో, మీకు పేరు ప్రతిష్ఠ లతిశయించగలవు. మిత్ర సహాయాన ధనాదాయంగల దినం.

కుంభం : పదిమందీ మెచ్చుకునే పని చేయదపడుతారు. నాల్గు విధాలా ఆదాయమున్నది. కళారంగంలో చొరవ, ఆదాయం సంభవం. వ్యర్థా రాంక్లేసానికి తగిన దినంగాదు.

మీనం : బంధు మిత్రులను కలిసికొంటారు. జరుగవలసిన పనులు సక్రమంగా జరుగుతాయి. మిత్ర సహాయాన, ఒక కార్యంలో విజయం సాధింపనోన్నారు.

విద్వాన్ కోటుసత్యరంగయ్యశాస్త్రి

పోలీసుల అత్యాచారం: ఎం. ఎల్. ఎ. ఆరోపణ

నల్గొండ, డిసెంబరు 12:

దస్‌చార్జీల పెరుగుదలకు నిరసనగా హుజూర్ నగర్ తాలూకానేరేడుచర గ్రామంలో ప్రదర్శన జరిపిన వారిపై పోలీసులు యదేచ్ఛగా లాఠీచార్జీజరిపి అనేకమంది అమాయకులను బ్రహ్మాండంగా గాయపరచారని మిర్యాల గూడ శాసన సభ్యుడు శ్రీ అరిబండిలక్ష్మీ నారాయణ తెలియజేశారు.

కొందరు విద్యార్థులు బస్సులకు గాలితీసారని, దీనితో పోలీసులు రెచ్చిపోయి కనిపించిన వారినల్లా కొట్టారని ఆయన ఆరోపించారు.

నేరేడుచెర్లలకిని ఉన్నత పాఠశాలలోనికి వెళ్ళి అమాయకులు, బలహీనులు అయిన ఆకారపు బ్రహ్మచారి అనే విద్యార్థిని ప్రధానోపాధ్యాయునిముందే కొట్టి బూటుకాళ్ళతో రమ్మనుకుంటు బయటకు తీసుకొనివచ్చి పోలీసు స్టేషన్‌లో పెట్టారని ఆయన పేర్కొన్నారు.

బ్రహ్మచారిని కొట్టుడగా చూస్తూ నిలబడిన లింగారెడ్డి నికూడా కొట్టి తుడ్చుకుంటూ పోలీస్ స్టేషన్‌కు తీసుకొనివెళ్ళారని, ఇతర ప్రాంతాలనుండి కూలి పనులకై వచ్చిన ఇద్దరు హరిజనులను ఎల్లాపురం గ్రామం నుంచి చుట్టు చూపుగా వచ్చిన శ్రీ బుచ్చిరెడ్డి అల్లుడ్ని తీవ్రంగాకొట్టారని ఆయన తెలిపారు.

అదేరోజు రాత్రి 10 గంటలప్రాంతంలో హుజూర్‌నగర్ ఎస్.డి.ఓ, గరిపల్లి సబ్‌ఇన్‌స్పెక్టర్లు పోలీసులబలగంతో ప్రధానోపాధ్యాయుని ఇంటికెళ్ళి దుర్భాషలాడుతూ విద్యార్థుల నందరినీ తెల్లవారేటప్పటికి పోలీసు స్టేషన్‌కు అప్పగించని పక్షంలో వారంటు దారా ఉద్యోగాన్ని సస్పెండ్ చేయబడగలరని బెదిరించారు.

ప్రక్కగ్రామం దర్శించడానికు పోలీసులు వెళ్ళి శ్రీ వేమూరి వెంకటరత్నం కూడారుడి కోసం ఇల్లంతా గాలించి రేపివడంతో స్త్రీలను అమాయకులని చిత్రవధలు పెట్టారని, పోలీసుల ఈ దురాగతం నిజంకాదు వాటి దుష్చర్యలను మరపించేవిధంగా అయన పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ విషయమై సమగ్రదర్యాప్తు జరిపించి పరిస్థితులను సమగ్రతకు రక్షణ కల్పించాలని అయన విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పలుచోట్ల ముందు జాగ్రత్తకై 144 వ సెక్షన్ విధించారు.

(పి. స.)

చౌటుప్పల్ రైతుల ఇక్కట్లు

నల్గొండ జిల్లా రామన్నపేట తాలూకా చౌటుప్పల్ ప్రాంత రైతులు చౌటుప్పల్‌లో నిలార్జ సహకార పరపతి సంఘాధ్యక్షుడు శ్రీగుమ్మి రాంరెడ్డి అధ్యక్షతన సమావేశమై ప్రాంతీయ రైతు సేవాసహకార సంఘాల కొరకు క్రింది కార్యక్రమాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు : శ్రీ జి. రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులు : శ్రీ జి. బక్కారెడ్డి, జి. మల్లారెడ్డి ప్రధానకార్యదర్శి : జి. సత్యనారాయణ, కార్యదర్శులు : శ్రీ జి. నెంకటేశము, వి. రాజారెడ్డి, కోశాధికారి : ఎ. రామచంద్రారెడ్డి, నిర్వహణ కార్యదర్శి : శ్రీ జి. మాధవరెడ్డి మరో 9 మంది కార్యవర్గ సభ్యులు, మంగళ్లు ముఖ్య సలహాదారులుగా ఎన్నికైనారు.

కరువు పరిస్థితి మారుమూల పల్లెగ్రామము లేక రైతులు తమ పశువులను కబేళాకు విక్రయిస్తున్నారు. ఈ దుర్భర పరిస్థితిని తొలగించేందుకు ప్రభుత్వము సబ్సిడీపైన పశుగ్రాసాన్ని ప్రత్యేకమైనికి సరఫరా చేయాలని, ఇటీవల నల్గొండజిల్లాలో విద్యుచ్ఛక్తి సరఫరాలో జరిగిన అవకతవకలలో రైతులు పొలాలు ఎండిపోయి నష్టపోయిన పంట నష్టపోయారని. కనుక విద్యుచ్ఛక్తి శాఖవారు జిల్లాలోని రైతులకు విద్యుచ్ఛక్తి వినియోగ చార్జీలలో తగ్గింపు ఇవ్వవలసిందిగా సూచనకోరింది. రైతులు బాకీలను చెల్లించవలసిన వ్యవసాయబుణాల వసూళ్లను వాయిదా వేస్తూ, జప్తు ఉత్తర్వులను ఉపసంహరిస్తూ అనావృష్టి వల్లకలిగే నష్టాలను డిసెంబరు 81 వరకు చెల్లించే అవకాశము కల్పించాలని, రైతులు తమ వ్యవసాయిక అవసరాలు తీరుచుకోవటానికి అన్ని వర్గాల రైతులకు తీర్పు కాలికి, స్వల్ప కాలిక బుణాలు సమకూర్చి సంజాయి చేయాలని విజ్ఞప్తి చేసింది.

వ్యవస్థాపక కార్యదర్శి (శ్రీ [illegible]) సమావేశములను [illegible] కృతజ్ఞతలు తెలియ చేశారు.

'ఫల్గుణ' ధాన్యం కొనగోలుకు వినతి

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు క్రింద ఖరీఫ్ పంట కాలంలో ఫల్గుణ రకం ధాన్యాన్ని రైతులు అధికంగా పండించారని, ప్రభుత్వం మద్దతు ధరలో కొనుగోలు చేయాలని ఎడమకాలువ ఆయకట్టు రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. రెడ్డి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

